
# వందేమాతరం

## ఎమ్.ఎస్.వి. గంగరాజు

మరదలు రమ పెళ్ళి అయిపోయాక ఆ మర్నాడే తిరుగు ప్రయాణం కట్టేం నేనూ సరోజా. ట్రెయిన్ రాగానే పై బెర్తు మీద నేనూ, క్రింది బెర్తు మీద బాబిగాడితో సరోజా సర్దుకున్నాం. ఏసీ కంపార్ట్ మెంట్ వాతావరణం అలసి ఉన్న మా శరీరాలకి ఆహ్లాదకరంగా తోచింది. మేం బోగీ ఎక్కేసరికీ చాలా మంది ప్రయాణీకులు అప్పటికే నిద్రావస్థకి చేరుకున్నారు. లైటు తీసేసి కర్టెన్లు దగ్గరగా లాగి నిద్రకుపక్రమించాం. సన్నటి శబ్దంతో రైటు సాగిపోతోంది. పెళ్ళి పనులతో బాగా అలసి ఉన్న మాకు వెంటనే నిద్ర పట్టేసింది.

***

అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరో



పిల్లాడు గుక్కపట్టి ఏడుస్తూండడంతో మెలకువ వచ్చింది నాకు. మా బాబిగాడేమోనని కిందకు తొంగి చూశాను. వాడూ, సరోజా మంచి నిద్రలో ఉన్నారు. సైడు లోయర్ బెర్తు మీద నుండి వినవస్తోందా ఏడుపు. ఏసీ బోగీ కావడం వలనా, ఇతరత్రా బోగీ అంతా నిశ్శబ్దంగా ఉండడం వలనా ఆ పిల్లాడి ఏడుపు చాలా బిగ్గరగా వినవస్తోంది. కర్టెన్ తొలగించి చూశాను. మా బాబిగాడి వయసే ఉంటుంది ఆ పిల్లాడికి. తల్లీ, తండ్రీ ఎంత సముదాయిస్తున్నా గుక్క పట్టి ఏడుస్తూనే ఉన్నాడు. పిల్లాడి ఏడుపుకి కంగారు పడిపోతున్నారా తల్లిదండ్రులు. నేను బెర్తు మీద నుండి కిందకు దిగేను. మా ఎదుటి బెర్తుల మీద నున్న ఇద్దరు వ్యక్తులూ సన్నగా గురకపెడుతూ నిద్రపోతున్నారు. ఆ అబ్బాయి ఏడుపు వారిద్దరి గాఢనిద్రనీ చెదరగొట్టలేకపోతోంది. సరోజా, బాబిగాడు ఇంచుమించుగా అదే నిద్రలో ఉన్నారు. నేను సరోజ పక్కనే కూలబడ్డాను బాబిగాడిని గమనిస్తూ. ఆ పిల్లాడి ఏడుపుకి బాబిగాడి నిద్ర చెడుతుందేమోనని ఆందోళన కలిగింది. ఇంతలో సరోజ లేచింది.

''పక్క బెర్తు మీద బాబు గుక్కపట్టి ఏడుస్తున్నాడు. పాపం! ఏమైందో కనుక్కో'' అన్నాను మెల్లగా.

''అలాగే, కనుక్కుంటా, బాబిగాడు కిందకి దొర్లిపోతాడేమో మీరు చూస్తూ ఉండండి. నేనిప్పుడే వస్తాను'' అంటూ లేచి వెళ్ళింది.

ఆ బాబు అలా ఏడుస్తూనే ఉన్నాడు మా బాబిగాడు లేచిపోతాడేమోననే ఆందోళన ఎక్కువైంది నాలో.

''బాబుకి ఆకలిగా ఉందేమో! పాలు పట్టకూడదూ?'' తను బాత్రూం నుండి వస్తూ ఆ దంపతులతో అనడం విన్నాను.

పిల్లాడిని తండ్రి బుజ్జగిస్తూనే ఉన్నాడు. అతడి బుజ్జగింపులు వినే ధోరణిలో లేడు బాబు.

''పాలడబ్బా, బాటిలూ, ఫ్లాస్కూ ఉన్న బేగ్ ప్లాట్ ఫారం మీద మరచిపోయి ట్రెయిన్ ఎక్కేశాం హడావిడిలో. రాజమండ్రి స్టేషన్ లో పాలు దొరుకుతాయేమో చూడాలి'' కంగారు పడుతూ అంది ఆ తల్లి.

సన్నటి శబ్దం చేసుకుంటూ సాగిపోతోంది రైలు. పిల్లాడి ఏడుపుకి ఎదుటి బెర్తుమీద నిద్రపోతున్న వ్యక్తిలో కదలిక వచ్చింది. చిరాగ్గా ఆ దంపతుల వైపొకసారి చూపు ప్రసరించి తనకేమీ పట్టనట్టుగా ముసుగు తన్ని మళ్ళా నిద్రకుపక్రమించాడు.

''పాల డబ్బా, బాటిలూ ఉన్న బేగ్ మరచిపోయి రైలెక్కేసారట! ఆకలి వలనే పాపం బాబు ఏడుస్తున్నాడు. రాజమండ్రి స్టేషన్ అప్పుడే ఎక్కడొస్తుందీ?'' వాచీ చూసుకుంటూ అంది సరోజ మెల్లగా.

మంచి నిద్ర చెడిపోవడం వలన కోపంగా ఉన్న నాకు సరోజ మాటలు మరి కాస్త చిరాకు కలిగించాయ్.

''మన బాబిగాడి వయసే ఉంటుంది ఆ పిల్లాడికి. అప్పుడే డబ్బా పాలేమిటి? ఈ కాలం ఆడవాళ్లకి ఫాషనెక్కువైపోతున్నాయ్. తమ అందచందాలు చెదరకుండా ఉండాలనుకుంటే పెళ్ళిళ్ళెందుకు చేసుకోడం? పిల్లల్నెందుకు కనడం? పాలడబ్బా మరచి పోతేనేం? ఆ తల్లి పిల్లవాణ్ణి ఒడిలో వేసుకోవచ్చుగా'' ఆమెకు మాత్రమే వినబడేటట్టుగా అన్నాను చిరాకుపడుతూ.

సన్నటి శబ్దం చేసుకుంటూ సాగిపోతోంది రైలు. పిల్లాడి ఏడుపుకి ఎదుటి బెర్తుమీద నిద్రపోతున్న వ్యక్తిలో కదలిక వచ్చింది. చిరాగ్గా ఆ దంపతుల వైపొకసారి చూపు ప్రసరించి తనకేమీ పట్టనట్టుగా ముసుగు తన్ని మళ్ళా నిద్రకుపక్రమించాడు.

''ష్! మెల్లగా మాట్లాడండి. వాళ్ళు వింటే బాగుండదు. వాళ్ళ ప్రాబ్లమేమిటో మనకు తెలియదుగా'' అంది సరోజ మెల్లగా.

''ప్రాబ్లమేమిటో తెలుస్తూనే ఉందిగా! కాకపోతే, ఆవిడ వర్కింగ్ ఉమన్ అయివుంటుంది. బ్రెస్ట్ ఫీడింగ్ అలవాటు చేస్తే ప్రాబ్లమవుతుందని మొదటి నుండి మానేసి ఉంటుంది. ఇక ఇప్పుడు విచారిస్తే సమస్య తీరదు కదా!'' నాలో నేను అనుకుంటున్నట్టుగా అన్నాను.

పిల్లాడు తెరలుతెరలుగా ఏడుస్తూనే ఉన్నాడు. తల్లి దండ్రులు తల్లడిల్లిపోతున్నారు. నాకేం చేయాలో పాలుపోలేదు. బాబిగాడికి డబ్బాపాలు అవసరం లేదు కనుక ఆ సరంజామా ఏదీ మా దగ్గర లేదు.

సరోజని నిద్రపొమ్మని చెప్పి నేను బాత్రూం వైపు నడిచాను. పిల్లాడి ఏడుపుకి సమీపబెర్తుల మీదనున్న ప్రయాణీకులు విసుక్కుంటూ లేస్తున్నారు. ముఖం కడుక్కుని తలుపు తెరిచి ఏదైనా స్టేషను వస్తుందేమోనని చూస్తూ నిలబడ్డాను టీ తాగాలనే తలంపుతో.

మనసులో మాత్రం ఆ పిల్లవాని తల్లి మీద విసుక్కుంటూనే ఉన్నాను. 'స్త్రీకి మాతృత్వం లభించడం భగవంతుడిచ్చిన వరం లాంటిది. పసిపిల్లలకి తల్లిపాలకు మించిన పోషకాహారం మరేదీ లేదని ఎన్నో ప్రకటనలు వెలువడుతూనే ఉన్నాయి. ఆమె బాగా చదువుకున్న పిల్లలా ఉంది. ఆ మాత్రం అవగాహన లేకపోవడమేమిటి? తల్లిపాలల్లో బిడ్డకు కావలసిన పోషక పదార్థాలతో బాటు బిడ్డకవసరమైన రోగనిరోధక శక్తి కూడా పొందుపరచబడి ఉందట. అనవసరమైన భేషజాలకి పోయి మాతృత్వాన్ని మంటగలుపుతున్నారు ఇటువంటి స్త్రీలు' నా ఆలోచనల్లో నేనుండగా ఆ పిల్లాడి తండ్రి గ్లాస్ డోర్ తెరుచుకుని వచ్చి నా దగ్గర నిలబడ్డాడు. ఆ పిల్లాడు నిద్రపోయినట్టున్నాడు. అతడి ముఖంలో ఆందోళన లేదు. ప్రసన్నంగా ఉంది.

''క్షమించండి. మీకు నిద్రాభంగమైనట్టుంది'' అన్నాడు తల వంచుకుని.


నా కోపం ఆవిడ నుండి అతడిపైకి చేరింది. ''మాకు నిద్రాభంగమవ్వడం సమస్య కాదు. పాపం, ఆ పసికందుని అంతగా ఏడిపించడం బాధాకరం'' అన్నాను అతణ్ణి సూటిగా చూస్తూ.

నా మాటలు విని అతడు మౌనంగా ఉండిపోయాడు.

నా మాటలకి అతడు స్పందించకపోవడంతో నాలో సహనం నశించింది.

''పాలడబ్బా మరిచిపోతేనేం? మీ శ్రీమతి




పిల్లాణ్ణి కాస్త ఒడిలో వేసుకోవచ్చుగా'' కాస్త కటువుగానే అన్నాను. మంచి నిద్ర చెడిపోవడం, ఆకలికి ఆ పిల్లాడు అంతగా రోదించడం నా గొంతులో కరుకుదనం కలిగించాయి.

అతడు బయట చీకట్లోకి చూస్తూ నిర్లిప్తంగా ఉండిపోయాడు. అతడు చలించకపోవడం గమనించాక నాలో చిరాకు ఎక్కువైంది.

''కొంతమంది ఈ కాలం స్త్రీలు బిడ్డకు పాలిస్తే తమ అందం చెడిపోతుందని బిడ్డకి స్తన్యపానం చేయకూడదనే అపోహలో ఉంటున్నారని అక్కడక్కడా చదువుతూనే ఉన్నాం. బిడ్డకు కావలసిన పోషక పదార్థాలూ, రోగ నిరోధక శక్తీ తల్లిపాలల్లో ప్రకృతి సహజంగా పొందుపరచబడ్డాయి. ఈ విషయం ఏ తల్లీ విస్మరించకూడదు. వాళ్ళు విస్మరించినా గుర్తుచేసి వాళ్లని ఒప్పించే బాధ్యత మనపై ఉంది'' అన్నాను మందలించే ధోరణిలో.

అతను నా వైపు చురుగ్గా చూశాడు.

''మీరు పొరబడ్డారు. ఆ పిల్లాడు మా బిడ్డ కాదు!'' అన్నాడు.

''మరి?''

''మా వదిన గారబ్బాయి''.

''అయ్యో!అలాగా?'' అతడి మాటలు విని చకితుణ్ణయ్యాను. 'నిజం తెలుసుకోకుండా ఆ అమ్మాయిని ఎంతగా దూషించుకున్నాను' బాధపడుతూ తల దించుకున్నాను.

మళ్ళీ అతడే అన్నాడు ''మాకు వివాహం జరిగి ఆరు నెలలు మాత్రమే అయింది. మా ఆవిడ అక్కా, బావా కారు ప్రమాదంలో నాలుగు రోజుల క్రితం మరణించారు. ఈ అబ్బాయికి ప్రమాదం తప్పింది. వాళ్ళకి మేం తప్ప దగ్గర బంధువులెవ్వరూ లేరు. ఈ రోజే పోలీసులు పిల్లాడిని మాకప్పగించారు. పిల్లాడికి తల్లీ, తండ్రీ లేని లోటు తీర్చాలనే మాతో తీసుకుని వెళ్తున్నాం. పిల్లల పోషణలో ఏమాత్రం అనుభవం లేకపోవడం వలన ఈ సమస్య వచ్చిపడింది'' అతడి మాటలకి అవాక్కయ్యాను.


సైడు బెర్తు మీద ఆ అమ్మాయి కెదురుగా సరోజ కూర్చుని ఉంది. సరోజ ఒడిలో కొంగుచాటున ఆమె వక్షానికి హత్తుకుని ఉన్నాడు ఆ బాబు తెల్లటి బుల్లిపాదాలు ఉల్లాసంగా కదుపుతూ. అంతవరకూ తల్లడిల్లిపోయిన తల్లి కాని ఆ తల్లి తృప్తిగా వాళ్ళిద్దర్నీ చూస్తూ కూర్చుంది. లేత నీలం రంగు కాంతిలో అందమైన ఆమె కళ్లలో ద్యోతకమవుతున్న కృతజ్ఞతా భావాన్ని బిడ్డ క్షుధార్తి తీర్చడంలో నిమగ్నమై వున్న సరోజ గుర్తించిందో లేదో కాని నేను గమనించగలిగాను.


''క్షమించండి. మీ ఇద్దర్నీ తప్పుగా అర్థం చేసుకున్నాను'' అన్నాను సిగ్గుపడుతూ.

''ఫర్వాలేదు ఈ పరిస్థితిలో ఎవరైనా అలానే అర్థం చేసుకుంటారు'' అన్నాడతడు. నా ప్రవర్తనకి కోపగించుకోలేదు సరికదా నా పట్ల కృతజ్ఞతా భావం ప్రదర్శిస్తున్న అతని సంస్కారానికి ఆశ్చర్యం కలిగింది.

ఇక అతనికెదురుగా నిలబడడానికి ముఖం చెల్లక గ్లాస్ డోర్ తెరుచుకుని లోనికి నడిచాను. అతను అక్కడే ఉండిపోయాడు.

బాబు ఏడుపు వినిపించడం లేదు. నా బెర్తు దగ్గరకొచ్చాక అక్కడి దృశ్యాన్ని చూసి అప్రతిభుణ్ణయ్యాను.

సైడు బెర్తు మీద ఆ అమ్మాయి కెదురుగా సరోజ కూర్చుని ఉంది. సరోజ ఒడిలో కొంగుచాటున ఆమె వక్షానికి హత్తుకుని ఉన్నాడు ఆ బాబు తెల్లటి బుల్లిపాదాలు ఉల్లాసంగా కదుపుతూ. అంతవరకూ తల్లడిల్లిపోయిన తల్లి కాని ఆ తల్లి తృప్తిగా వాళ్ళిద్దర్నీ చూస్తూ కూర్చుంది. లేత నీలం రంగు కాంతిలో అందమైన ఆమె కళ్లలో ద్యోతకమవుతున్న కృతజ్ఞతా భావాన్ని బిడ్డ క్షుధార్తి తీర్చడంలో నిమగ్నమై వున్న సరోజ గుర్తించిందో లేదో కాని నేను గమనించగలిగాను.

తల వంచుకుని వచ్చి బాబిగాడి పక్కన కూర్చున్నాను. నిద్రపాడు చేసినందుకు ఆ పిల్లాడిపైన, ఆ దంపతులపైనా విసుక్కున్నాను కాని ఆ పిల్లాడి ఆకలి తీర్చే ప్రయత్నం చెయ్యలేకపోయాను. పరిపూర్ణ మాతృమూర్తి అయిన సరోజ ఆ చిన్నారి వ్యథని అర్థం చేసుకుని దాని నివారణకుపక్రమించి ఆ దంపతుల మనసులలోనే కాదు నా మనసులోనూ జేజేలు పలికించుకుంది.

★